



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ  ఆదివారం 29 -06-2025  సంపుటి : 01  సంచిక :200  ఎడిటర్ : పెనుగొండ సతీష్  పేజీలు : 08  వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



## 2029లో నియోజకవర్గాల

# పునర్విభజన

### పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

- జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే
- పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం



**హైదరాబాద్, జూన్28(ఆకాంక్ష ):** 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో

మిగతాది 2 లో...

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

### ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు

### జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్

**గద్వాల,జూన్28(ఆకాంక్ష ):** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను,



మిగతాది 2 లో...

# పివి గురించి ఎంత చెప్పకున్నా తక్కువే

### సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే: కేటీఆర్



**హైదరాబాద్,జూన్28(ఆకాంక్ష ):** మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?

- జిహెచ్ఎంసి ముందు బిఆర్ఎస్ నేతల ధర్నా
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కార్పోరేటర్లు



2

## బహుముఖ్ బనారస్

# ఓ మంచి పుస్తకం

### ఆవిష్కరించి అభినందించిన వెంకయ్యనాయుడు



**హైదరాబాద్,జూన్28(ఆకాంక్ష ):** పోలీసు అధికారిగా ఉండి మంచి పుస్తకం రాయడం గొప్ప విషయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కిల్లాడ సత్యనారాయణ రచించిన పుస్తకం 'బహుముఖ బనారస్' ను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్య ఆలయ జ్ఞాపికను సత్యనారాయణ ఆయనకు అందించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని అన్నారు. మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది అని చెప్పారు. యువతలో మార్పు రావాలని, సామాజిక, సాంస్కృతిక పునర్ వైభవం సాధించాలని సూచించారు. హిందూ అనేది జీవన విధానం అని సంపద, జనాభా, విజ్ఞానం ఉన్న దేశం మనది అని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాలు వికసిత భారత్ కు తోడ్పడతాయని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య

మిగతాది 2 లో...

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బిఆర్ఎస్ మద్దతు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**హైదరాబాద్,జూన్28(ఆకాంక్ష ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని..



మిగతాది 2 లో...

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

- అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
- ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్,జూన్28(ఆకాంక్ష ):** పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో దఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1



మిగతాది 2 లో...

# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

**హైదరాబాద్,జూన్28(ఆకాంక్ష ):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద



పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి

మిగతాది 2 లో...

## పివి గురించి ఎంత చెప్పకున్నా తక్కువే

సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గ్టటెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం  వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని.. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని చెప్పుకొచ్చారు. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

నాయుడు మాట్లాడారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు. 'మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది' అని వెంకయ్యనాయుడు అన్నారు.


## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు.  రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

రేవంత్ రెడ్డి  నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పివికి చంద్రబాబు, లోకేశ్ ఘన నివాళి





అమరావతి,జూన్28(ఆకాంక్ష ): మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పీవీని స్మరించుకున్నారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను దేశ పరిస్థితిని మార్చేశాయని గుర్తు చేసుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని అంటూ కొనియాడారు. 'భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?




హైదరాబాద్,జూన్28(ఆకాంక్ష ): అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు  ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసిందన్నారు. పేరు మార్చాలని ఉద్దేశం ఉంటే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందన్నారు. 'ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు' అని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే తాము కొనసాగించడం జరిగిందన్నారు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తుకు వస్తారని.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారని.. మరి అది కట్టింది ఎవరని ప్రశ్నించారు. తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని విమర్శించారు.

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు

నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమిషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన




1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన  నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరిచారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్  కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా శ్రీ త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవ సంస్థ



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** గోదావరిఖని విట్టల్ నగర్ లో ఉండే నిరుపేద కుటుంబానికి చెందిన అర్షియా, ఆర్ఫియాలో స్కూలు ఫీజు కట్టడానికి ఇబ్బంది పడుతున్నారు. పిల్లల ఫీజు నిమిత్తం సుష్మ శ్యామ్ సహకారంతో రూ.5 వేలు అందించారు. అదేవిధంగా పిల్లలకు అవసరమయ్యే నోట్ బుక్స్ ను కూడా అందజేశారు. భవిష్యత్తులో బాగా చదవాలని ఉన్నత శిఖరాలు అందుకోవాలని, ఎలాంటి అవసరాలు ఉన్న మేము ముందుంటామని త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు శ్రావన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా ఫౌండేషన్ నసీమా, స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు పాల్గొన్నారు.

## ఓదెల గ్రామ సంఘాల పదాధికారులకు శిక్షణ కార్యక్రమం...



**ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పదాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సెర్ప్ సీఈవో ఆదేశాల మేరకు ఈ శిక్షణ శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు నిర్వహించబడింది. శుక్రవారం 21 గ్రామ సంఘాలు, శనివారం 20 గ్రామ సంఘాలకు చెందిన పదాధికారులకు ఒక్కరోజు శిక్షణను అందించినట్టు ఏపీఎం లతా మంగేశ్వరి తెలిపారు. గ్రామ సంఘాల బలోపేతం, సేవల అందింపు, కార్యాచరణ పద్ధతులు తదితర అంశాలపై వివరమైన శిక్షణ ఇవ్వబడిందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఆర్పీలు కృష్ణవేణి, ఉపేంద్రలు శిక్షణా ఉపన్యాసాలు ఇచ్చారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న, సెర్ప్ సిబ్బంది సీసీలు మారేళ్ల శ్రీనివాస్, పాలితం మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజకుమారి, అకౌంటెంట్ భవాని, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సంఘాల పదాధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఆర్థిక నేరగాడు జగన్...

**పశ్చిమగోదావరి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో శనివారం జల జీవన మిషన్ పథకం పనులకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాజీ సీఎం వైయస్ జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. జగన్‌ను ఆర్థిక నేరగాడిగా పేర్కొన్న మంత్రి... "ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఆయన ఐదేళ్ల పాలన ప్రజల కోసం కాదు... తన స్వప్రయోజనాల కోసం మాత్రమే సాగింది. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు," అని విమర్శించారు. వైయస్ జగన్ పాలనలో ప్రజలు నరకం అనుభవించారని మంత్రి వ్యాఖ్యానించారు. అందిన కాడికి అన్నిచోట్ల దోచి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత ఆయనదేనని దుయ్యబట్టారు. ఇకపై అటువంటి పాలన మళ్లీ రాకూడదని ప్రజలు గమనించాలన్నారు.

## పాకిస్థాన్‌లో దారుణం..16 మంది జవాన్లు మృతి

**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** పాకిస్తాన్ దారుణమైన ఘటన చోటు చేసుకుంది. సైనికులు వెళ్తున్న కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 16 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ సైనికాధికారులు ప్రకటించారు. ఈ దాడిలో పౌరులు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు సహా 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆఫ్గానిస్థాన్ సరిహద్దులో ఉన్న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. పేలుడు పదార్థాలతో ఉన్న వాహనంతో ఉగ్రవాది సైనికుల కాన్వాయ్ పైకి దూసుకెళ్లాడు. దీంతో 13 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా.. మరో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో ఆరుగురు పిల్లలు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ఈ దాడికి బాధ్యత తీసుకుంటూ ప్రకటన చేసింది.

## సంక్షేమాన్ని గాలికొదిలేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నా చంద్రబాబు: శ్రీకాంత్ రెడ్డి



**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** సంక్షేమాన్ని గాలికొదిలేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎపి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. అమరావతి పేరుతో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు లక్షల కోట్లు దోచుకుంటున్నారని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఇప్పటికే లక్షా 60 వేల కోట్లకు పైగా అప్పు తెచ్చారు ఏం చేశారు? అని ప్రశ్నించారు. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టారని, రాయలసీమ ప్రజలను ఊరించడానికే బనకచర్ల ప్రాజెక్టు అని శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

## నిజామాబాద్ పసుపు బోర్డును ఇంకెన్నీ సార్లు ప్రారంభిస్తారు...

**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** నిజామాబాద్ పసుపు బోర్డును ఇంకెన్నీ సార్లు ప్రారంభిస్తారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. రేపు(ఆదివారం) కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా నిజామాబాద్ లో పసుపుబోర్డును ఆయన ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ.. బిజెపి నాయకులపై ఫైరయ్యారు. ఇప్పటికే రెండుసార్లు పసుపుబోర్డును ప్రారంభించారని.. మూడోసారి ప్రారంభించేందుకు అమిత్ షా వస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్.. ఈ విషయం చెప్పకుండా అమిత్ షాను ఇక్కడికి తీసుకువస్తున్నారేమోనని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని పసుపు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే పసుపుబోర్డుకు చట్టబద్ధత కల్పించాలని కవిత అన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి నేత్రదానం..!


- అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధుడు
- నేత్రదానం చేయాలని అవగాహన కల్పించిన మాజీ ఎస్పై శారద
- మృతుని నేత్రాలను దానం చేసిన కుటుంబం
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సేకరణ
- అభినందించిన ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ శ్యామ్ సుందర్



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అనారోగ్యంతో మరణించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి చింతకింది శ్రీహరి (80), మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించారు. మరణించినా ఆయన చూపు మాత్రం సజీవంగా ఉంచడానికి నేత్రదానం చేయాలని ఎస్పై శారద కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. సంధించిన కుటుంబ సభ్యులు, మృతుని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన చింతకింది శ్రీహరి సింగరేణి ఏరియా వర్క్ షాప్ లో పని చేసి చాలా కాలం క్రితం రిటైర్డ్ అయ్యారు. ఇంట్లోనే ఉంటున్న శ్రీహరి అనారోగ్యంతో శనివారం ఇంట్లోనే మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే.. ఆయన చూపు సజీవంగా ఉండడమే కాకుండా, మరో ఇద్దరి జీవితాలకు వెలుగులు పంచవచ్చని మృతుని దగ్గరి బంధువు, సదాశయ ఫౌండేషన్ మహిళా ప్రతినిధి, మాజీ ఎస్పై శారద అవగాహన కల్పించారు . దీంతో స్పందించిన మృతుని భార్య అనసూర్య, కొడుకులు, కోడళ్ళు శ్రీనివాస్ – నీలిమ, అశోక్ – లావణ్య, కూతురు, అల్లుడు స్వరూప – వేణుగోపాల్ దుఃఖంలో కూడా సమాజ హితం కోసం మృతుని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబాన్ని గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు తదితరులు అభినందించారు. శ్రీహరి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# ప్రజా ప్రభుత్వంలో పథకాల వర్షం

### రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...





**పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రజల సంక్షేమానికి కట్టుబడి పలు పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. శుక్రవారం ఎలిగేడు మరియు సుల్తానాబాద్ మండల కేంద్రాల్లో ఘనంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే విజయరమణ రావు నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎలిగేడు మండల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 16 మంది లబ్ధిదారులకు రూ.16,01,856 విలువైన కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు, 43 మందికి రూ.14,21,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అదే వేదికలో %ణ=ణూ–చాజు=ా/×ఖూ% ఆధ్వర్యంలో లోన్ బీమా మరియు ప్రమాద భీమా పథకాలు ద్వారా పలు గ్రామాల లబ్ధిదారులకు రూ.4,95,285 విలువైన చెక్కులు అందజేశారు. తర్వాత సుల్తానాబాద్ పట్టణంలోని %ూఎ=% గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 605 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 33 మందికి రూ.33,03,828 విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 105 మందికి రూ.41,37,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో రద్దయిన రేషన్ కార్డులను మళ్లీ మంజూరు చేస్తూ, పేదల కుటుంబాలకు భరోసా కలిగిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పథకాలు వేగంగా అమలవుతున్నాయి. త్వరలో కొత్త రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం అవుతుంది," అని తెలిపారు. అలాగే రైతుల ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయడమే కాకుండా వడ్ల బోనస్ లాంటి సబ్సిడీలను ఘనంగా చెల్లించడం మన ప్రభుత్వ విజయాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీర్, ఎంపీడీఓ దివ్యదర్శన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినిపల్ ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షుడు చిలుక సతీష్, శ్రీగిరి శ్రీనివాస్, సైరి మహేందర్, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, బిరుదు కృష్ణ, పన్నాల రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రభుత్వంపై విశ్వాసం చూపించారని స్పష్టమైంది.

# హనరీ డాక్టరేట్, సేవారత్న అవార్డు లను అందుకున్న యలమంచి ఉదయ్ కిరణ్




**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ను స్థాపించి ట్రస్టు ద్వారా అచిర కాలంలో విస్తృతమైన విశిష్ట సేవలు ప్రజలకు అందించిన విధానంను వారి సేవలను గుర్తించి శనివారం రోజున ఇంటర్నేషనల్ జి హెచ్ పి యూనివర్శిటీ నుండి "సోషల్ వర్క్" లో గౌరవ హానరీ డాక్టరేట్ దేశవ్యాప్తంగా సామాజిక సేవలో అద్భుత కృషికి "సేవా రత్న జాతీయ అవార్డును మియాపూర్ డివిజన్ కి చెందిన యలమంచి ఉదయ్ కిరణ్ కి అందించారు. ఈ కార్యక్రమం చెన్నైలోని భారతీయ విద్యా భవన్ వేదికగా జరిగింది. ఈ వేడుకలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి , ప్రముఖ ఐ.ఎ.ఎస్ , ఐ.పి.ఎస్ అధికారులు, కమిషనర్ , ప్రిన్సిపల్ సెక్రటరీ ,మాజీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,లెఫ్టినెంట్ కర్నల్ (రిటైర్డ్), భారత శిక్షా రత్న అంతర్జాతీయ కమిషనర్ %–%యువ వ్యవహారాల , క్రీడల మంత్రిత్వ శాఖ డైరెక్టర్,ఇండియన్ ఆర్మీ,ఎడ్యుకేషన్ అంబాసిడర్, మరియు ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని అవార్డ్స్ ని ప్రదానం చేశారు. ఈ గౌరవ పురస్కారాలు వ్యక్తిగత విజయాల కంటే, మనందరి కలిసికట్టుగా సాగిన మార్పు యాత్రకు గుర్తింపు. ప్రతి సేవా చర్య, ప్రతి సహకార దశ, ప్రతి మనిషి జీవితం కోసం మనం చేసిన ప్రయత్నానికి ఇది ప్రతిబింబం అని ఈ గౌరవాలను నా వెంట నడిచిన ప్రతి వాలంటీర్‌కు, ఆశీర్వాదాలిచ్చిన ప్రతి మిత్రునికి, ప్రోత్సహించిన నాయకులకు, మార్పు కోసం కలలు కనే ప్రతి చేంజ్‌మేకర్‌కు నేను అంకితం చేస్తున్నాను అని తెలిపారు. ఈ గౌరవాలు ముగింపు కాదు మరింత బలంగా, మరింత బాధ్యతతో ముందుకు సాగాలన్న పిలుపు!నాయకత్వం అంటే సేవ ం నిజాయితీగా సేవ చేస్తే ప్రపంచం దానిని గౌరవిస్తుంది. ఈ గౌరవాలను అందించిన సంస్థలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది ఓ కొత్త సంకల్పం ఆరంభం మరిన్ని జీవితాల్ని స్పృశించాలి, మరిన్ని మార్పులను నడిపించాలి. మన మార్పు యాత్ర కొనసాగాలి%ౌా% సేవే శాశ్వత మార్గం అని యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇంతకముందు కూడా వీరి సేవలను గుర్తించి బెస్ట్ అచీవ్మెంట్స్ అవార్డును ప్రెస్ వింగ్స్ క్లబ్ నుండి అందుకున్నారు. ఈ గౌరవాలు ఆయనకు మరింత బాధ్యతను, సేవా సంకల్పాన్ని ఇచ్చాయి అని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, ఫౌండర్ యలమంచి ఉదయ్ కిరణ్ తెలిపారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం

## డా. వకుళాభరణం అధ్యక్షతన... కృష్ణయ్య నేతృత్వంలో బీసీ రౌండ్‌టేబుల్ సమావేశం

### 90 బీసీ సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలతో డిమాండ్



తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) : 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు హైదరాబాద్ లక్డీకపూల్‌లోని హెూటల్ అశోక్‌లోబిసి కమిషన్ మాజీ చర్మెన్ డా. వకుళాభరణం అధ్యక్షత శనివారం బీసీ అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది %వవ% సమావేశానికి మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్, సామాజిక శాస్త్రవేత్త నరగోని, వివిధ రాజకీయ పార్టీలు, 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత మాత్రమే గ్రామ%-%నగర స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలన్న డిమాండ్‌ను 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు తీర్మానాల రూపంలో సమర్థించారు.ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు %=%. కృష్ణయ్య నేతృత్వం వహించగా, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. %వవ% సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ "బీసీలకు రాజ్యాంగబద్ధంగా హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ు ఇప్పటివరకు రాష్ట్రపతిని కలిసేందుకు ఒక్క అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని కూడ పంపలేదు. ఇది ప్రభుత్వ వైఖరిపై బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది," అన్నారు."ఈ దశలో గవర్నర్ కార్యాలయం తక్షణంగా స్పందించాలి. రాష్ట్రపతికి బిల్లుల సమాచారాన్ని వివరించడంతో పాటు ప్రజల అభిప్రాయాన్ని చేరవేయాలి. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ు తగిన డేటా, కమిషన్ నివేదికల తర్వాతే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాలని డిమాండ్ చేస్తాం. ప్రభుత్వం మోసం చేస్తే ు మండల కార్యాలయాల వద్ద నిరసనలు చేస్తాం, ఎన్నికల ప్రచారం నిలిపేస్తాం. అవసరమైతే ఎమ్మెల్యేలు ఊర్లలో తిరగలేని పరిస్థితులు తలెత్తుతాయి," అని హెచ్చరించారు. అనంతరం మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "బీసీ జనాభా రాష్ట్రంలో 50 శాతం మించినా, ప్రాతినిధ్యం లేకుండా కొనసాగుతున్న తీరును ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంలోని 243-%ణ(6), 243-ు%(6) ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలవ్వాలి. ఇది అధికారమిత్రుల కృప కాదని, న్యాయమైన హక్కని గుర్తించాలి," అన్నారు. సామాజిక శాస్త్రవేత్త నరగోని మాట్లాడుతూ "బీసీలను స్థానిక ఎన్నికల వ్యవస్థ నుంచి దూరంగా ఉంచడం మాత్రమే కాకుండా ు కోట్లాది ఓటర్ల అభిమతాన్ని తక్కువ చేయడమే. రాష్ట్రంలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉన్న బీసీ వర్గాలకు చెందిన నేతలు కూడా మౌనంగా ఉండటం బాధాకరం. ఈప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా బీసీలు తీవ్ర ఆగ్రహంలో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గమనించి తక్షణంగా చర్యలు తీసుకోవాలి, లేదంటే ఇది సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీసే పరిస్థితులకు దారితీయొచ్చు," అని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం కమిషన్ నివేదికలు, గణాంక ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత చూపలేదు. బిల్లులను రాష్ట్రపతికి పంపినట్టు చెప్పి ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేస్తోంది. ఇది పూర్తిగా బీసీల హక్కులపై ఆటపడే చర్య," అన్నారు."ఈ పరిస్థితుల్లో బీసీ సంఘాల ప్రతినిధులతో కూడిన బృందం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించనుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా వినతిని అందించి, రిజర్వేషన్ల అమలుపై తక్షణ నిర్ణయం కోరనున్నాం. రాష్ట్రపతిని కలిసేందుకు అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేయాలన్న తీర్మానం కూడా ఈ సమావేశంలో ఆమోదించబడింది," అని స్పష్టం చేశారు. ఈ క్రింది తీర్మానాలను సమావీవ్వం ఏకగ్రీవంగా తీర్మానించింది.

1. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులపై తక్షణ నిర్ణయం వచ్చేలా గవర్నర్ కార్యాలయం తగిన చర్యలు తీసుకోవాలి.
2. రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ నివేదికలు, గణాంకాలు సిద్ధం చేసి 42 శాతం రిజర్వేషన్ల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలి.
3. ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ు బీసీ సంఘాలు మండల, జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు, ప్రచార నిర్బంధాలు ప్రారంభిస్తాయి. ఎన్నికల బహిష్కరణ అంశాన్ని సైతం పరిగణనలోకి తీసుకుంటాయి.

ఈసమావేశం లో ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలా వెంకటేష్, బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.రాజేందర్, బిసి ఫ్రంట్ రాష్ట్ర అద్యక్షులు గొర్రె మల్లేష్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి.అనంతయ్య,బిసిసేన రాష్ట్ర అద్యక్షులు బార్క కృష్ణ, బీసి అసంఘటిత కార్మికుల సంఘం రాష్ట్ర అద్యక్షులు చిక్కుడు బాలయ్య ముదిరాజ్ ,రాజు నేత, మణికంత, రామకృష్ణ, సతీష్, రామ్మూర్తి, జగన్మోహన్,షాద్నగర్ నియోజకవర్గం బిసి సేన మహిళా సంఘం అధ్యక్షులు బాస వరలక్ష్మి,ప్రదాన కార్య దర్శి సౌజన్య,శారద,జయ,శ్రీనివాస్, విజయ చందర్, సాగర్, తిరుమలగిరి అశోక్, నారాయణ, శివకుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య, పిల్లలున్నవాడితో వద్దు బేటా అని చెప్పా

- యాంకర్ స్వేచ్ఛ తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు
- పూర్ణచందర్ మృగం లాంటి వాడు అన్న స్వేచ్ఛ తండ్రి
- అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని స్వేచ్ఛ పేరెంట్స్ డిమాండ్
- భార్య, పిల్లలున్నవాడితో వద్దు బేటా అని చెప్పా.. యాంకర్ స్వేచ్ఛ తండ్రి ఆవేదన

ఆకాంక్ష : ప్రముఖ తెలుగు టీవీ యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ ఆత్మహత్య రాష్ట్రంలో కలకలం రేపుతోంది. స్వేచ్ఛ మృతిపై ఆమె తండ్రి సంచలన విషయాలు వెల్లడించారు. పూర్ణచందర్ రావు అనే వ్యక్తి వల్లే తన కూతురు చనిపోయిందని. అతడు కనిపించిన అమ్మాయిలను అనుభవించే మృగం లాంటి వాడని ఆరోపించారు. తమ కూతురి మరణంపై అనుమానాలున్నాయని చెప్పారు. ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాంటి వారిని కఠినంగా మళ్లీ ఏ అమ్మాయి జోలికి పోకుండా కఠినంగా శిక్షించాలన్నారు. ప్రముఖ తెలుగు టీవీ యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ శుక్రవారం (జూన్ 27) ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతోంది. అయితే తాజాగా స్వేచ్ఛ మృతిపై స్పందించిన ఆమె తండ్రి శంకర్ వొటార్కర్.. "సమయం తెలుగు"కు సంచలన విషయాలు వెల్లడించారు. భార్యా పిల్లలు ఉన్నవాడితో వద్దూ బేటా.. అని చెప్పిన స్వేచ్ఛ వినలేదని అన్నారు. ఆమె చాలా ధైర్యవంతురాల, అందరికీ కౌన్సిలింగ్ ఇచ్చేదని కానీ ఇలా ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందో అని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్ణచందర్ రావు అనే వ్యక్తి మృగం అని, కనిపించిన అమ్మాయిని అనుభవించేవాడని సంచలన ఆరోపణలు చేశారు. "మా అమ్మాయికి పెళ్లై కూతురు ఉంది. ఆ తర్వాత ఆమె భర్తతో విడాకులు తీసుకుంది. మళ్లీ పెళ్లి చేద్దామని అనుకున్నా.. ఈ క్రమంలో స్వేచ్ఛకు ఓ న్యూస్ ఛానెల్‌లో పూర్ణ చందర్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. వాడు ఒక మృగం. కనిపించిన అమ్మాయిని అనుభవించడానికి ప్రయత్నించే మృగం. నా కూతురుకు విడాకులు కాగానే వెంటపడ్డాడు. ఆ తర్వాత ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నారు. కానీ నేను, నా భార్య అందుకు ఒప్పుకోలేదు. వాడు ఇంతకుముందు వేరే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పిల్లలు కూడా ఉన్నారు. అందుకే భార్యాపిల్లలు ఉన్నోడ్నితో వద్దు బేటా.. భార్యాపిల్లలు లేనోడ్ని చేస్కో అని చెప్పాం." అని తెలిపారు స్వేచ్ఛ తండ్రి.





### 'ఐదేళ్లలో మొన్ననే మొదటిసారి చూశా'

"మొన్న, జూన్ 26న మొదటిసారి కలిశాడు. తామిద్దరం విడిపోతున్నామని, వచ్చి మాట్లాడమని మా అమ్మాయి చెప్పింది. అందుకే కలిశా. కూతురితో మాట్లాడిన తర్వాత. వాడితో మాట్లాడా. అప్పుడు వాడు.. మూడేళ్లు వెంటపడితే లివింగ్‌లో ఉండటానికి స్వేచ్ఛ ఒప్పుకుందని చెప్పాడు. అయితే ఆర్థికంగా కూడా ఆమెకు అంత అవసరం ఉండేది కాదేమో. అయితే ఇలా చిన్న చిన్న గొడవలు చాలా సార్లు వచ్చాయి. అతడి అమ్మానాన్నలతో మాట్లాడతాం అంటే.. మా బిడ్డ ఒప్పుకోలేదు. అలా చేస్తే ఆత్మహత్య చేసుకుంటా అని చెప్పింది." అని చెప్పారు.

### 'ఇలాంటి మృగం సమాజానికి చేటు'

"ఇలాంటి మృగాలు ఉంటే సమాజానికి నష్టం. నా కూతురిలా ఎవరూ బలి కావొద్దు. వాడు ఎంతో మంది జీవితాలను నాశనం చేశాడు. చట్టబద్ధంగా వాడిని కఠినంగా శిక్షించాలని నా కోరిక. మళ్లీ జీవితంలో వాడు ఏ అమ్మాయి జోలికి వెళ్లొద్దు." అని చెప్పారు. "స్వేచ్ఛ మృతదేహాన్ని చూస్తే ఉరి వేసుకున్నట్లు లేదు. ముక్కులోంచి రక్తం వచ్చింది. ఆత్మహత్య లాగా అనిపిస్తలేదు. అనుమానంగా ఉంది. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించాలి. మాకు నాయం జరిగేటట్టు చూడాలని డిమాండ్ చేస్తున్నాం" అని స్వేచ్ఛ తండ్రి వెల్లడించారు. "పూర్ణచందర్.. స్వేచ్ఛను ట్రాప్ చేసి ఆమె తన జీవితాన్ని ముగించేలా చేశాడు. వాడే హంతకుడు. కేసు పెట్టి జైలుకు పంపి కఠినంగా శిక్షించాలి. అతడికి సహకరించిన వారు ఎవరున్నా.. వారిని కూడా శిక్షించాలి. అలాంటి వ్యక్తి పట్ల మహిళలందరూ అప్రమత్తంగా ఉండాలి. అందుకే మహిళలు అలర్ట్‌గా ఉండాలి. నిందితులను శిక్షించే వరకు జర్నలిస్టులు, మహిళా సంఘాలు, రాజకీయ నేతలు కూడా ముందుకు రావాలి అని కోరుతున్నా." అని స్వేచ్ఛ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. తన 14ఏళ్ల మనుమరాలు కూడా గొడవలు జరుగుతున్నప్పుడు ధైర్యంగా తన తల్లికోసం కాపలా ఉందని తెలిపారు. ఇక, పర్సనల్ సమస్యల వల్లే తన తల్లి ఇలా చెప్పిందని స్వేచ్ఛ కుమార్తె తెలిపింది. సాధారణంగా ఇలా ఉండేది కాదని చెప్పింది. జవహర్ నగర్‌లోని తన నివాసంలో ఉరివేసుకొని శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్టు తమకు సమాచారం వచ్చిందని పోలీసులు తెలిపారు. స్వేచ్ఛ అంత్యక్రియలు శనివారం (జూన్ 28) సాయంత్రం రాంనగర్ పరిధిలోని అడిక్‌మెట్ శ్మశాన వాటికలో పూర్తయ్యాయి. యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# పిజెఆర్ నేతృత్వంలోనే హైదరాబాద్ హైటెక్ సిటీకి పునాది : రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : పి.జనార్ధన్ రెడ్డి(పిజెఆర్) నేతృత్వంలోనే హైదరాబాద్ హైటెక్ సిటీకి పునాది పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ టెక్నాలజీ పార్క్ పేరును హైటెక్ సిటీగా మార్చి చంద్రబాబు అభివృద్ధి చేశారని సిఎం చెప్పారు. శనివారం ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన పిజెఆర్ ఫ్లైఓవర్ ను సిఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పిజెఆర్ ఇల్లు ఒకప్పుడు జనతా గ్యారేజీగా ఉండేదని, జంట నగరాల సమస్యల పరిష్కారం కోసం ఆయన కృషి చేసేవారని చెప్పారు. ఆయన కృషి వల్లే నగరంలోకి సురక్షిత మంచి నీరు వచ్చిందని తెలిపారు. వాజ్‌పేయీ, పీవీ నర్సింహారావు వల్లే ఐటీ కారిడార్ అభివృద్ధి జరిగిందన్నారు.కాగా, రూ.182.75 కోట్లతో 6 లేన్లతో 1.2 కిలోమీటర్ల మేర పిజెఆర్ ఫ్లైఓవర్ ను నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభం కావడంతో గచ్చిబౌలి చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య తగ్గనుంది.

# అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం, సిగ్గుచేటు: కెటిఆర్



తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) : అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం, సిగ్గుచేటు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. రూ.5 భోజనం 'అన్నపూర్ణ' పథకం పేరు మార్చడంపై మండిపడ్డారు. ఢిల్లీ బాసులకు విధేయత కోసం వాళ్ల పేరును మార్చుకోవచ్చు కదా? అని ఎద్దేవా చేశారు. వాళ్ల పేరును రాజీవ్ లేదా జవహర్ గా ఎందుకు మార్చుకోకూడదు? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చాక ఈ అర్థరహిత చర్యలన్నింటినీ రద్దు చేస్తాం అని కెటిఆర్ పేర్కొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి, పి.వి. నరసింహారావుకు శివసేన పార్టీ ఘననివాళి



తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) : భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, పి.వి. నరసింహారావు 104 జయంతి సందర్భంగా పివి ఘాట్ లో శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సుదర్శన్ ఆద్వర్యం లో నేతలు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ పి.వి.దిలోతైన మేధస్సు, అనేక భాషల్లో ప్రావీణ్యం, కవి, రచయితగా ఆయన ప్రతిభ, అపూర్వమైన దూరదృష్టితో కూడిన రాజనీతిజ్ఞుడిగా ఆయన నిలిచారు. భారత ఆర్థిక సంస్కరణలకు శిల్పిగా, ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసి, దేశాన్ని అభివృద్ధి మరియు వృద్ధి మార్గంలో నడిపించారు. ఆధునిక భారత పితామహుడిగా ఆయనను విశ్వవ్యాప్తంగా గౌరవిస్తారు. ఆయన నాయకత్వంలో మన దేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిందన్నారు. భారత మాతకి, తెలంగాణ ముద్దుబిడ్డగా, ఆయన దేశానికి చూపిన అపారమైన నిబద్ధత, స్థితప్రజ్ఞత, ధైర్యం, పట్టుదల తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ఈ రోజు ఆయన వారసత్వాన్ని స్మరించుకుంటూ, బలమైన, స్వయం సమృద్ధి భారతదేశాన్ని నిర్మించడంలో ఆయన కలలు నెరవేర్చేందుకు మనమందరం కట్టుబడి ఉన్నామని %వవ% సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు. %వవ% కార్యక్రమం లో రమ కాంతారావు, శ్రీకాంత్ రెడ్డి, లింగాల మల్లేష్ , వెంకటేష్, వీరయ్య, శివ, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు

# మహారాష్ట్ర ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదు

## కానీ ప్రైమరీ స్కూల్ స్థాయిలో వద్దు : శరద్‌పవార్



ముంబై(ఆకాంక్ష న్యూస్) : మహారాష్ట్ర ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదని, అయితే 1 నుంచి 4 తరగతుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాలని నిబంధన విధించడం మాత్రం తగదని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. 5వ తరగతి నుంచి హిందీ నేర్చుకోవడం విద్యార్థులకే మంచిదన్నారు.భాషా వివాదాలపై శుక్రవారం పవార్ స్పందిస్తూ.. దేశంలో 55 శాతం మంది మాట్లాడే హిందీని అలక్ష్యం చేయలేమన్నారు. మరాఠా, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని మూడోభాషగా బోధించాలని గత వారం మహారాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులతో వివాదం మొదలైంది.మహారాష్ట్ర విద్యార్థులపై హిందీని రుద్దే ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, జూలై 5, 7 తేదీల్లో విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శివసేన (ఉద్ధవ్), మహారాష్ట్ర నవ నిర్మాణసేన పార్టీలు గురువారం ప్రకటించాయి. మరాఠీ మూలాలు రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం భాషాపరమైన ఎమర్జెన్సీని విధిస్తోందని విమర్శలు చేశాయి.

## పూర్తి పారదర్శకంగా మహిళా పోలీసుల బదిలీల ప్రక్రియ - జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు



**మచిలీపట్నం, ఆకాంక్ష :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల అనుగుణంగా పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ జరుగుతుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా శనివారం ఎన్టీఆర్ జిల్లా మరియు ఏలూరు జిల్లాలకు చెందిన మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల %ూ+=ా% సమావేశ మందిరం నందు నిర్వహించడం జరిగింది.ఈ బదిలీలలో ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న ప్రదేశాలకు బదిలీ చేసేలా చర్యలు చేపట్టారు. ఈరోజు మొత్తం 530 మంది మహిళా పోలీసులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎస్పి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆదేశాల మేరకే మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ నిర్వహించడం జరుగిందని ఇది పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. శనివారం నిర్వహించిన బదిలీల్లో మ్యూచువల్ ట్రాన్స్ఫర్, స్పౌస్ కోట, దివ్యాంగులకోట, మరియు ఆరోగ్య సమస్యల ప్రాతిపదికన బదిలీలు చేపట్టడం జరిగింది.బదిలీలు కోరుకునేవారు తమ స్వగ్రామం, వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలు కోరుకోవాలని, ఖాళీల వారీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను డిస్ప్లే నందు ఉంచగా వాటిలో మీరు ఎన్నుకున్న ఆప్షన్ల ఆధారంగా బదిలీలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో కమిటీలను పూర్తి చేయాలి



**పెడన, ఆకాంక్ష :** పెడన నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో కమిటీలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కోరారు. శనివారం పెడన నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు, సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గోపు సత్యనారాయణ, పరిశీలకులు గోకరకొండ సునీల్ మరియు అన్ని మండల అధ్యక్ష,కార్యదర్శులు,వివిధ మండలాల పార్టీ పరిశీలకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లో ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామ,వార్డు కమిటీలను పార్టీ నాయకులు కార్యకర్తల ఆమోదంతో పూర్తి చేసి పార్టీ కేంద్రానికి పంపాలని అన్నారు.పార్టీ పరిశీలకులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలు ప్రకారం సంస్థగత విధి విధానాలను,మండల పరిశీలకులు అనుసరించవలసిన పద్ధతులను వివరించారు. ఈ సమావేశంలో గూడూరు మండల అధ్యక్షుడు పోతన స్వామి,పెడన మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, పెడన పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,బంటుమిల్లి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు,కృత్తివెన్ను అధ్యక్షుడు ఒడుగు తులసీరావు,పరిశీలకులు లింగాల మురళి,తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కొత్త పార్కులను నిర్మించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం



**విజయవాడ, ఆకాంక్ష :** నగరంలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కొత్త పార్కులను నిర్మించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో శాఖధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగరంలో ఉన్న రోడ్డులన్ని గుంతలు లేని రోడ్లుగా తీర్చిదిద్దాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఇంటి వద్ద సేకరించడమే కాకుండా వాటిని జిందాల్ కి తరలించేలా చర్యలు తీసుకోవాలని వాహనాలను సద్వినియోగం చేస్తూ నగరంలో పరిశుభ్రత పెంచాలని, నగరంలో కొత్త పార్కులను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, నగరపాలక సంస్థ పరిధిలో గల ఆస్తులన్నీ స్ట్రక్చరర్స్ స్టెబిలిటీను ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎస్టేట్ అధికారుల సమన్వయంతో పరిశీలించాలని అన్నారు.ఈ సమావేశం లో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి. సత్యకుమారి, పి. సత్యనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ ఎస్ వి కే చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీనివాస్, సురేఖ, సామ్రాజ్యం, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

## మహాన్యూస్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఆకాంక్ష :** ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా వ్యవహరించాల్సిన పరిస్థితుల్లో, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడమే వార్తా సంస్థల ప్రధాన ధ్యేయం. ఇటువంటి తరుణంలో, ప్రశ్నించే గొంతును నొక్కిపెట్టే ప్రయత్నంగా "మహాన్యూస్" మీడియా సంస్థ కార్యాలయంపై జరిగిన దాడి తీరమైన అమానుష చర్య. వాస్తవాలను బయటపెట్టడమే అర్థం చేసుకోలేని శక్తులు, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేయగల మీడియా సంస్థలపై ఈ విధంగా దాడులు జరపడం అత్యంత దుర్మార్గం. ఈ దాడి కేవలం మహాన్యూస్ పైకాదు %-% అన్ని స్వతంత్ర, ధైర్యవంతమైన మీడియా వేదికలపై జరిపిన దాడిగా మేం భావిస్తున్నాం. జనస్వరం మీడియా తరఫున మేము ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీడియా స్వేచ్ఛను పరిరక్షించాలన్నదే ప్రజాస్వామ్య పరిరక్షణకు తొలి అడ్డుగట్టు. మేము మహాన్యూస్ సంస్థకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నాం.దఅధికారులు వెంటనే స్పందించి ఈ దాడి వెనుక ఉన్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే, స్వేచ్ఛగా ప్రశ్నించే గొంతులను నిశ్శబ్దం చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని నిలదీయాల్సిందే.

## దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు సహకరించండి:డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం



**విజయవాడ, ఆకాంక్ష :** దోషరహిత, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అర్హులైన యువ ఓటర్లను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.కలెక్టరేట్‌లోని ఎవిఎస్ఎన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు బూత్ లెవెల్ అధికారులతో బూత్ లెవెల్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకొని అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్వోకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు. మరణించిన ఓటర్ల తొలగింపు పై అన్ని స్థాయిలలోను విచారణ చేయాలని, ఒకే కుంటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా, ఒకే డోర్ నెంబర్‌తో నమోద్కె ఉన్న నగరపాలక సంస్థ పరిధిలో అపార్టమెంట్ విషయంలోను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాజకీయ పక్షాల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.సమావేశంలో ఎన్నికల సెల్ డిప్యూటీ తహాశీల్దార్ ఎఎస్ఆర్ గోపాలరెడ్డి, వై రామయ్య (టిడిపి), తరుణ్ కాకాని (బీజేపీ), బి. పుష్పరాజ్ (బిఎస్పి) బొర్రా కిరణ్ (ఐఎన్సి), ఎస్.అనిల్‌చంద్ (ఐఎన్సి) పాల్గొన్నారు

## మహిళల ప్రగతి సమాజ ఉన్నతికి సోపానం

- ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించి... ట్యాబ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము
- మహిళా సాధికారకతకు నాడు ఎన్టీఆర్... నేడు చంద్రబాబు కృషి
- గుడివాడలో ఉత్తమ డ్వాక్రా సంఘానికి...రూ.5 ఐదు లక్షల వ్యక్తిగత ప్రోత్సాహక నగదు అందిస్తా



**గుడివాడ, ఆకాంక్ష :** మహిళల ఉన్నతిలోని సమాజ ప్రగతి ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మానసికంగా బలవంతులైన మహిళలు, శారీరక దృఢత్వంతో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలోని మెప్మా ఆర్పిలతో శనివారం ఉదయం ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని 89మంది ఆర్పిలకు.రూ.33 వేల విలువచేసే ట్యాబ్లు పంపిణీ చేశారు.ముందుగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. దేశంలో మహిళలకు సమాన హక్కు కల్పించిన మొదటి వ్యక్తి స్వర్గయ ఎన్టీఆర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మహిళల ఆర్థిక ప్రగతికి సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ప్రతి ఒక్కరూ బాల ,బాలికలను సమానంగా చూడాలన్నారు. ప్రాథమిక దశ నుండే బాలికలను దృఢమైన వ్యక్తులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే రాము సూచించారు. నా ఇద్దరు ఆడపిల్లలను ఇదేవిధంగా పెంచానని, ఆయన తెలిపారు. నేడు వారిద్దరు తమ రంగాల్లో విజయవంతంగా ముందుకు దూసుకుపోతున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.నేటికీ అనేక చోట్ల బాలికలపై వివక్షత చూపడం బాధాకరమన్నారు. నేడు మహిళా శక్తి గొప్పతనాన్ని ప్రపంచం గుర్తించిందని, వారు విజయం సాధించలేని రంగం అంటూ లేదని ఆయన పేర్కొన్నారు.మహిళలు ప్రగతి సాధిస్తేనే సమాజం ముందుకు వెళుతుందన్న విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గుడివాడ నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల ఉన్నతికి తాను అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఉత్తమ సంఘానికి నా వ్యక్తిగతంగా రూ.5 లక్షల ప్రోత్సాహక నగదు అందిస్తానని ఎమ్మెల్యే రాము ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, గోర్జీ సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్ రావు, పలువురు మున్సిపల్ అధికారులు, మెప్మా ఉద్యోగులు,%ా% లు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలుగు భాషీయుల సంఖ్య మళ్ళీ దేశంలో రెండో స్థానాన్ని పొందాలి:మండలి బుద్ధప్రసాద్

- కేరళలో రాష్ట్రేతర తెలుగు సమాఖ్య 10వ జాతీయ సదస్సు
- రాష్ట్రేతర ఆంధ్రులు తెలుగు భాషను తేలికగా అభ్యసించే విధంగా ఆంగ్ల, హిందీ భాషల అక్షరాలతో ప్రత్యేక పుస్తకం ఆవిష్కరణ
- రాష్ట్రేతర ఆంధ్రులు తెలుగు చదవటం రాయటం నేర్చుకోవాలి
- మూడు భాషల్లో ముద్రించిన తెలుగు వెలుగు పుస్తకం ఆవిష్కరణ



**కేరళ, ఆకాంక్ష :** జనగణనలో తెలుగు భాషీయులుగా నమోదు చేసుకుని తిరిగి దేశంలో రెండవ స్థానానికి తెలుగు చేరేలా రాష్ట్రేతర ఆంధ్రులు కృషి చేయాలని ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కేరళ రాష్ట్రం ఎర్నాకులం కడవంత్రలో ఉన్న గిరినగర్ కమ్యూనిటీ హాలులో జాతీయ సదస్సు జరిగింది. రాష్ట్రేతర తెలుగు సమాఖ్య, ఆంధ్ర సాంస్కృతిక సంఘం - కొచ్చిన్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రేతర తెలుగు సంఘం పదవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలి బుద్ధప్రసాద్ ప్రసంగిస్తూ ఆధునిక కాలంలో వృత్తి, వ్యాపార రీత్యా వలసలతో ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన తెలుగు వారి సంఖ్య దాదాపు ఉమ్మడి తెలుగు రాష్ట్ర జనాభాకు సమానంగా ఉంటుందన్నారు. రాష్ట్రేతర ఆంధ్రులు తాము స్థిరపడిన ప్రాంతాల భాషా సంస్కృతులను నేర్చుకుంటూనే తమ మాతృభాషను కొనసాగించాలని తహతహలాడుతున్నారని తెలిపారు. వారిలో చాలా మంది తెలుగును మాట్లాడతారు కానీ వ్రాయటం, చదవటం రాదన్నారు. ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న తెలుగు వారి మాతృ భాషా సంస్కృతులను పరిరక్షించటానికి 2015లో ఏర్పడిన రాష్ట్రేతర తెలుగు సమాఖ్య దేశ వ్యాప్తంగా సభ్యులు కలిగి వివిధ ప్రాంతాలలో క్రియాశీలకంగా ఉన్న తెలుగు సంస్థలు రాష్ట్రేతర తెలుగు సమాఖ్యకు అనుబంధంగా ఇతర తెలుగు సంస్థల సమన్వయంతో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వాలు, అనేక తెలుగు సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. కానీ సుదూర ప్రాంతాలు కావటం, కొన్నిచోట్ల స్థానిక భాషల ఆధిపత్య ధోరణులతో తెలుగు నేర్చుకోవటం కుంటుపడిందన్నారు. ఈ సందర్భంలో రాష్ట్రేతర తెలుగు భాషా సంస్థలు తెలుగు భాషా నిష్ణాతులతో చర్చించి దేశవ్యాప్తంగా రాష్ట్రేతర ప్రాంతాల్లో తెలుగు నేర్పించాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు.తదనుగుణంగా ఇతర రాష్ట్రాలలోని తెలుగు అధ్యాపకులతో ఒక కమిటీ ఏర్పరిచి వారి సూచనలతో ఆచార్య డి.మునిరత్నం నాయుడు నేతృత్వంలో ఐదుగురు నిష్ణాతులైన సభ్యులతో పాఠ్య పుస్తక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలుగు బోధనకు అవసరమైన పాఠ్య ప్రణాళికను రూపొందించి మొదటి తరగతికి తెలుగు, ఆంగ్ల, హిందీ భాషల అక్షరాల ద్వారా తెలుగు భాషను తేలికగా అభ్యసించే విధంగా ప్రత్యేక పుస్తకం తయారు చేసినట్లు తెలిపారు. ఈ పుస్తకం ఆన్లైన్లో అభ్యసించే వారికీ, ప్రత్యక్ష బోధనకు కూడా ఉపయోగపడుతుందన్నారు.రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ద్వారా ప్రారంభించబోయే తెలుగు బోధనకు సంబంధించిన కోర్సుకు ప్రభుత్వ సంస్థల గుర్తింపు కోసం ప్రయత్నం జరుగుతోందని వివరించారు. తెలుగు వెలుగు వాచక పుస్తకం తయారీలో సహకరించిన అధ్యాపకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రేతర ఆంధ్రుల పిల్లలకు ఈ పుస్తకం ద్వారా తెలుగు నేర్పించే ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తెలుగు భాష నేర్పించడమే కాకుండా వారికి సర్టిఫికెట్లు ఇస్తే మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. పార్లమెంటు సభ్యులు గోపీనాథ్ మాట్లాడుతూ తమిళనాడులో తమిళాన్ని నిర్బంధంగా నేర్పిన విధంగా తెలుగు రాష్ట్రాల్లో తెలుగుని నేర్పించకపోతే భాష మనుగడ ప్రశ్నార్ధకమవుతుందని అన్నారు. జనగణనలో తెలుగు మాతృభాషగా నమోదు చేయాలని పిలుపునిచ్చారు.డాక్టర్ మునిరత్నం నాయుడు మాట్లాడుతూ రాష్ట్రేతర ఆంధ్రులు ప్రతి ఒక్కరూ భాషా సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సాహిత్య గోష్ఠికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య డాక్టర్ వెలుదండ నిత్యానందరావు, సమన్వయకర్తగా డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరి వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్రేతర తెలుగు సంఘం ప్రచురించిన "తెలుగు వెలుగు" వాచకాన్ని మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.సాయంత్రం దశమ వార్షికోత్సవ శుభారంభం సందర్భంగా జ్యోతుల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.జాతీయ సదస్సు ప్రారంభ సభకు కొచ్చిన్ ఆంధ్ర సాంస్కృతిక సంఘం అధ్యక్షులు ఎం.హరి హర నాయుడు స్వాగతం పలికారు. రాష్ట్రేతర తెలుగు సంఘం అధ్యక్షులు రాళ్లపల్లి సుందర రావు అధ్యక్ష ఉపన్యాసం చేశారు. రాష్ట్రేతర తెలుగు సంఘం కార్యదర్శి పీవీపీసీ ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

# ఫిర్యాదు అందిన 3 గంటల్లోనే పార్కును కాపాడిన అధికారులు

- హైడ్రా దూకుడు
- ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే పరిష్కారం
- హైడ్రా పని తీరుపై ల ప్రశంసలు
- ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే పార్కు సేవ్




**హైదరాబాద్:** హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కట్టడికి రేవంత్ సర్కార్ తెచ్చిన హైడ్రా వ్యవస్థ దూకుడుగా పనిచేస్తోంది. కుత్బుల్లాపూర్‌లో కబ్జాకు గురైన పార్కును కేవలం మూడు గంటల్లోనే కాపాడి హైడ్రా తన సత్తా చాటింది. తప్పుడు పత్రాలతో ఆక్రమించిన వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, హైడ్రా చర్యలను కొనియాడుతున్నారు. ఇంతకీ హైడ్రా ఎలా స్పందించింది? ప్రజలు ఏమంటున్నారు? హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలను కట్టడి చేసేందుకు అలానే చెరువులు, బఫర్ జోన్‌లోని జాగాలు, నాళాలను కబ్జాల బారి నుంచి కాపాడటం కోసం రేవంత్ సర్కార్ హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రారంభమైన మొదటి రోజు నుంచే హైడ్రా దూకుడుగా ముందుకు సాగుతూ.. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది. అక్రమ నిర్మాణాలు, కబ్జాలకు పాల్పడే వారి పట్ల హైడ్రా సింహ స్వప్నంగా మారిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. హైడ్రా చర్యల పట్ల నగరవాసులు హర్షం వ్యక్తం చేయడమే కాక.. మద్దతుగా నిలుస్తున్నారు. ఫిర్యాదు అందితే చాలు వెంటనే రంగంలోకి దిగి.. దాన్ని పరిష్కరిస్తుంది హైడ్రా. ఈ క్రమంలో హైడ్రా పని తీరుకు నిదర్శనంగా నిలిచే సంఘటన ఒకటి వెలుగు చూసింది. ఫిర్యాదు అందిన మూడు గంటల్లోగా పార్కును కాపాడింది హైడ్రా. ఆ వివరాలు.. ఫిర్యాదు అందిన 3 గంటల్లోనే పార్కును కాపాడిన హైడ్రా తీరుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వెలుగు చూసిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ, జీడిమెట్ల గ్రామంలో.. సర్వే నంబర్ 218, 214లో ఉన్న రుక్మిణి ఎస్టేట్స్‌కు చెందిన పార్కును హైడ్రా కాపాడింది. మొత్తం పార్కు విస్తీర్ణం సుమారు 1200 గజాలుగా ఉంటే.. తప్పుడు పత్రాలతో సగానికి పైగా దాన్ని కబ్జా చేశారు. గతంలో ఎన్ని సార్లు దీని గురించి అధికారులకు ఫిర్యాదు చేసినా లాభం లేకపోయింది. ఈ క్రమంలో హైడ్రా వ్యవస్థ వచ్చిన తర్వాత.. పార్కులో ఉన్న ఈ కబ్జాలు తొలగించాలని కుత్బుల్లాపూర్ రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ హైడ్రా కార్యాలయానికి వచ్చి కమిషనర్ ఏవీ రంగనాథ్‌కి ఫిర్యాదు చేశారు. పార్కు ఎలా కబ్జాకు గురయ్యిందో వివరించారు. వారి ఫిర్యాదు అందుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెంటనే స్పందించారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కి ఫోన్ చేసి.. పార్కులో ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. పార్కు కబ్జా గురించి శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఫిర్యాదు అందితే.. సాయంత్రానికే సిబ్బందితో కలిసి రంగంలోకి దిగిన హైడ్రా.. పార్కులో ఉన్న ఆక్రమణలను తొలగించింది. అంతటితో ఆగక.. వెంటనే పార్కు చుట్టూ ప్రహరీ గోడను నిర్మించింది. ఫిర్యాదు చేసిన 3 గంటల్లోనే సమస్యను పరిష్కరించడంతో ఈ ప్రాంత వాసులు హైడ్రా పని తీరుపై ప్రశంసలు కురిపించారు. మరుసటి రోజు అనగా శనివారం ఉదయం పార్కులోకి వచ్చిన పరిసర ప్రాంత ప్రజలు ప్రహరీ గోడ చూసి ఊపిరి పీల్చుకున్నారు. ఆ పక్కనే ఈ పార్కును హైడ్రా కాపాడుతుంది అంటూ ఏర్పాటు చేసిన బోర్డును చూసి మురిసిపోయారు. హైడ్రా చర్యలను అభినందించారు. హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇతర సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కంచ గచ్చిబౌలి భూములపై వెనక్కి తగ్గని సర్కార్



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధికి ఉన్న అడ్డంకులు తాత్కాలికమేనని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కంచ గచ్చిబౌలి భూముల్లో కొత్త కంపెనీలు ఏర్పాటు చేస్తే 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. పీజేఆర్ సేవలను స్మరించుకున్న ముఖ్యమంత్రి.. హైదరాబాద్‌ను ప్రపంచ నగరాలతో పోటీపడేలా తీర్చిదిద్దడమే తమ రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యమని తేల్చి చెప్పారు. గతంలో కంచ గచ్చిబౌలి భూములపై ఉన్న వివాదాలు, ఆక్రమణలు వంటి అంశాలను పరోక్షంగా ప్రస్తావించిన రేవంత్ రెడ్డి.. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధిని ఆపేది లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అనంతరం జరిగిన బహిరంగ సభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదం , హైదరాబాద్ నగర భవిష్యత్ ప్రణాళికలపై కీలక విషయాలు వెల్లడించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధికి ఉన్న ఆటంకాలు కేవలం తాత్కాలికమేనని స్పష్టం చేశారు. అక్కడ కొత్త కంపెనీల ఏర్పాటుతో దాదాపు 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రకటించారు. కొన్ని నెలల క్రితం చెలరేగిన కంచ గచ్చిబౌలి భూముల వివాదాన్ని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఈ విషయంలో తమ ప్రభుత్వం ముందుకే వెళ్తుందని తేల్చి చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని.. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా ఈ యజ్ఞం ఆగదని.. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో ప్రభుత్వంతో అందరూ కలిసి వస్తున్నారని స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలిలో భవిష్యత్తులో రాబోయే కంపెనీల ద్వారా సుమారు 5 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయని ముఖ్యమంత్రి చెప్పడం.. ఈ ప్రాంత అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు అర్థం అవుతోంది. దివంగత నాయకుడు పి. జనార్ధన్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని స్పష్టం చేశారు. పీజేఆర్ పోరాటాల వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా పీజేఆర్ ఎంతో గొప్ప పేరు సంపాదించారని.. హైదరాబాద్ దోమలగూడలోని ఆయన ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేదని తేల్చి చెప్పారు. పీజేఆర్ కృషి వల్లే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. హైటెక్ సిటీకి అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి శంకుస్థాపన చేస్తే.. చంద్రబాబు నాయుడు దాన్ని మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 లేయర్లుగా విభజించాలనుకున్నామని.. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాలుష్యం కారణంగా ప్రస్తుతం ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడిందని.. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే కారణం పాలకులకు సరైన ప్రణాళిక లేకపోవడమేనని తేల్చి చెప్పారు. వర్షం వస్తే చెన్నై నగరం అతాలాకుతలమవుతోందని.. బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోందని తెలిపారు. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నగరాల నుంచి మనం నేర్చుకోవాలని.. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు. డీజిల్ బస్సులను నగరం బయటికి పంపించే చర్యలు చేపట్టామని.. హైదరాబాద్‌లో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తామని స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొనేవారికి ట్యాక్స్ లేకుండా చేస్తున్నామని.. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో వరద ముంపు పెరిగిందని చెప్పారు. నగరంలో ఉన్న చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చేసిందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో వరద బయటికి వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారని.. బతుకమ్మకుంటను బీఆర్ఎస్ నేతలు ఆక్రమించుకుంటే.. వాటిని కబ్జా నుంచి విడిపించినట్లు చెప్పారు. హైదరాబాద్ నగరంపై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని చేపట్టామని తెలిపారు.

# తెలంగాణకు ఇందిరా గాంధీ ఇవన్నీ ఇచ్చారు..మోదీ ఏమిచ్చారు?

- పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన సీఎం రేవంత్
- బీజేపీ నేతలపై ఘాటు విమర్శలు
- మోదీ రాష్ట్రానికి ఏం ఇచ్చారని ప్రశ్నించిన సీఎం రేవంత్
- సీఎం రేవంత్ ప్రసంగం

**ఆకాంక్ష** పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వాలు హైదరాబాద్‌కు ఎన్నో ప్రాజెక్టులు తెచ్చాయని, మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ వంటి వాటికి నిధులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదని, అమిత్ షాను కలిసి మరోసారి విజ్ఞప్తి చేస్తానని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ గచ్చిబౌలిలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. 'పీవీ నరసింహరావు ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణకు హైటెక్ సిటీ వచ్చింది.. మన్మోహన్ సింగ్ పీఎంగా ఉన్నప్పుడు మెట్రో వచ్చింది. ఇక ఇందిరాగాంధీ హయాంలో హైదరాబాద్‌కు అనేక సంస్థలు వచ్చాయి. ఐడీఎల్, మిథాని, బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఐడీఎల్, ఈసీఐఎల్ వచ్చాయి. నేడు ఫార్మ రంగంలో హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయంటే ఇందిరా గాంధీ వల్లే. మరి నేను బీజేపీ నేతలను అడుగుతున్నాను.. మోదీ రాష్ట్రానికి ఏం ఇచ్చారు' అని సీఎం రేవంత్ రెడ్డి .. బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డిని ప్రశ్నించారు. 'మెదక్, చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, నిజామాబాద్, కరీంగనర్, ఆదిలాబాద్ ఎంపీలు బీజేపీ వాళ్లే. తెలంగాణలో సగం ఎంపీలను మీకే ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రజలు 8 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలను బీజేపీకి ఇచ్చారు. మరి మోదీ నుంచి మీరు రాష్ట్రానికి తెచ్చింది ఒక్కటి చూపించండి' అంటూ సీఎం రేవంత్ సవాల్ చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కూడా మోదీ మెట్రో ఇస్తున్నారు. గుజరాత్‌కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారు. ఢిల్లీకి యమునా ఫ్రంట్ రివర్, యూపీకి నమామి గంగా ఇచ్చారు అని తెలిపారు. అదే తాము తెలంగాణ కోసం మెట్రో విస్తరణ గురించి అడిగితే ఇవ్వడం లేదన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ఇవ్వడం లేదు. రీజనల్ రింగ్ రోడ్డు అడిగితే ఇవ్వడం లేదు. మేం ఏం పాపం చేశాం.. మా మీద ఎందకీ వివక్ష అంటూ సీఎం రేవంత్ రెడ్డి.. బీజేపీ నేతలను ప్రశ్నించారు. పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర బీజేపీ నేతల మీద విమర్శనాస్త్రాలు సంధించారు. 'నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లాను. ప్రధాని నరేంద్ర మోదీతో సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హోం మంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్రానికి వస్తున్నారు. మరో సారి ఆయనను కలిసి రిక్వెస్ట్ చేస్తాను' అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు పీజేఆర్ ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను శనివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ చాలా వరకు తగ్గనుంది. రూ.140 కోట్ల అంచనా వ్యయంతో 2022 మార్చి 1న దీని నిర్మాణానికి గత ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ఈ సంవత్సరం జూన్ 15 నాటికి నిర్మాణం పూర్తయ్యింది. ఇప్పటికే అక్కడ రెండు ఫ్లైఓవర్లు నిర్మించగా, వాటిపై మూడో స్థాయి నిర్మాణంగా దీన్ని నిర్మించారు.

# పి.వి.నరసింహారావు కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళులు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పి.వి.నరసింహారావు జయంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. బహుభాషా కోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తప్పిన ప్రమాదం

**తెలంగాణబ్యూరో (ఆకాంక్ష న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు శనివారం ఒక చిన్న ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారు టైరు అకస్మాత్తుగా ఊడిపోవడంతో ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో మంత్రి పూర్తిగా సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. అయితే ఆయన ప్రయాణించిన వాహనం స్వల్పంగా ధ్వంసమైంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మరో వాహనాన్ని ఏర్పాటు చేయగా, మంత్రి లక్ష్మణ్ ఆ కారులో తన నివాసానికి వెళ్లిపోయారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు జరగకపోవడం కొంత ఊరట కలిగిస్తోంది. ఘటనపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

# రామగుండం పోలీస్ కమీషనర్‌కు కేంద్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారం



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ఉత్కృష్ట సేవా పతకం కు ఎంపికయ్యారు. పోలీస్ శాఖలో గల గౌరవనీయమైన ఈ అవార్డు 2009 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఝా వృత్తిపరమైన నైపుణ్యం, బాధ్యతాయుతంగా నిర్వహించిన సేవలను గుర్తించి ఇవ్వబడింది. వివిధ హోదాలలో ఆయన పోషించిన పాత్రలు, క్రమశిక్షణతో కూడిన నాయకత్వం, ప్రజాభద్రత పట్ల ఆయన చూపిన చిత్తశుద్ధి ఈ పురస్కారానికి కారణమయ్యాయి. రామగుండం పోలీస్ కమీషనరేట్ అధికారులూ, సిబ్బందీ సీపీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంబర్ కిషోర్ ఝా సేవలు పోలీస్ శాఖకు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# మహిళలను వేధించేవారి బెండు తీస్తున్న షీ టీమ్స్.. 15 రోజుల్లో ఎంత మంది చిక్కారంటే..?



**ఆకాంక్ష :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలపై వేధింపులకు పాల్పడిన 141 మంది ఆకతాయిలను %బాఎజు ుఋఎం% అటకట్టించారు. వీరిలో 42 మంది మైనర్లు ఉండటం గమనార్హం. జూన్ 1వ తేదీ నుంచి 15 తేదీ వరకు వాట్సాప్, డైరెక్ట్ కంప్లైంట్లు, సోషల్ మీడియాలో వచ్చిన 163 ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలపై వేధింపులకు పాల్పడిన 141 మంది ఆకతాయిలను %బాఎజు ుఋఎం% అటకట్టించారు. వీరిలో 42 మంది మైనర్లు ఉండటం గమనార్హం. జూన్ 1వ తేదీ నుంచి 15 తేదీ వరకు వాట్సాప్, డైరెక్ట్ కంప్లైంట్లు, సోషల్ మీడియాలో వచ్చిన 163 ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకున్నారు. మెట్రో రైళ్లు, స్టేషన్లు, బస్టాపులు, ఆఫీసులు, కాలేజీల వంటి హాట్ స్పాట్లలో వేధింపులు చోటుచేసుకున్నాయని పోలీస్ అధికారుల తెలిపారు. అరెస్ట్ అయిన వారందరికీ ఎల్బీనగర్‌లోని పోలీస్ కమిషనర్ క్యాంప్ ఆఫీస్‌లో శిక్షణ పొందిన కౌన్సిలర్లు, ప్రొఫెషనల్ సైకాలజిస్టుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లకు సీనియర్ సైకాలజిస్టుల ద్వారా ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అందించారు. అదే సమయంలో మెట్రో రైళ్లు తదితర ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్ల ద్వారా ఆరుగురిని పట్టుకుని జరిమానాలు విధించారు. ఇక బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు స్వయం సహాయక సంఘాల సహకారంతో రాచకొండ పోలీసులు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రెండు బాల్య వివాహాలను అడ్డుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు %బాఎజు ుఋఎం% సేవలను అభినందించారు. ఎటువంటి ఇబ్బంది ఎదురైనా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి %బాఎజు ుఋఎం%ను సంప్రదించాలని కోరారు. అవసరమైతే రాచకొండ వాట్సాప్ కంట్రోల్ నంబర్ 8712662111 లేదా డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## భూమిని అప్పగించిన నాగార్జున నిజమైన హీరో

**ఆకాంక్ష :** నగరంలో మరో ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. గచ్చిబౌలి ట్రాఫిక్‌ను తగ్గించేందుకు పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రయాణీకులకు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. హీరో నాగార్జునపై కీలక వ్యాఖ్యలు చేశారు. %చీ% కన్వెన్షన్‌లో 2 ఎకరాల భూమిని.. నాగార్జున స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారన్నారు సీఎం రేవంత్. భూమిని అప్పగించిన నాగార్జున నిజమైన హీరో అని కొనియాడారు. నగరంలో చాలా నాలాలు, చెరువులు కబ్జాలకు గురయ్యాయని.. హైడ్రా ద్వారా ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చాలి. నగరంలో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. వాటిని జిల్లాలకు తరలించాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. ఆటోలు కూడా సీఎన్‌జీ, ఎలక్ట్రిక్‌కి మారాలి. ఎలక్ట్రిక్ వాహనాలకు పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తామని సీఎం మాటిచ్చారు. 35సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలిశానన్న సీఎం రేవంత్.. రాష్ట్రానికి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధిపై పని చేద్దామని పిలుపునిచ్చారు సీఎం రేవంత్.

## రైల్వే ట్రాక్‌పై కారు నడిపింది.. కట్ చేస్తే.. మెంటల్ ఆస్పత్రిలో తేలింది




**హైదరాబాద్ :** హైదరాబాద్ శివారు శంకర్‌పల్లి సమీపంలో రైలు పట్టాలపై సుమారు 7 కిలోమీటర్లు కారు నడిపిన 34 ఏళ్ల మహిళను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటన గురువారం, జూన్ 26న చోటు చేసుకుంది. ఆత్మహత్యాయత్నంగా భావిస్తున్న ఈ ఘటన తర్వాత ఆమెను మానసిక స్థితిని రివ్యూ చేసేందుకు ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య సంస్థలో చేర్చారు. హైదరాబాద్ శివారు శంకర్‌పల్లి సమీపంలో రైలు పట్టాలపై సుమారు 7 కిలోమీటర్లు కారు నడిపిన 34 ఏళ్ల మహిళను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటన గురువారం, జూన్ 26న చోటు చేసుకుంది. ఆత్మహత్యాయత్నంగా భావిస్తున్న ఈ ఘటన తర్వాత ఆమెను మానసిక స్థితిని రివ్యూ చేసేందుకు ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య సంస్థలో చేర్చారు లక్నోకు చెందిన ఈ మహిళ గతంలో గచ్చిబౌలిలోని ఐటీ కంపెనీలో ఉద్యోగం చేసేది. ఇటీవలే ఆమెకు విడాకులు కూడా మంజూరు కావడంతో మానసికంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే నాగులపల్లిలో కారుతో రైలు ట్రాక్‌లోకి ప్రవేశించిన ఆమె.. శంకర్‌పల్లి దిశగా ప్రయాణించడంతో రైలు రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారుల సహకారంతో ట్రైన్ సర్వీసులను సుమారు గంట పాటు నిలిపివేయాల్సి వచ్చింది. కొన్ని ప్యాసింజర్, గూడ్స్ ట్రైన్స్ ఆలస్యంగా నడిచాయి. సమయానికి స్పందించిన ప్రభుత్వ రైల్వే పోలీసులు (%+ాా%) ఆమెను రక్షించారు. ఆమెను ముందుగా ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం మానసిక స్థితి అంచనా కోసం ఎర్రగడ్డ %×వీ౦%కు తరలించారు. ఈ ఘటనపై %దీచీ%, రైల్వే చట్టం ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అలాగే, ఆమెను కేసు దర్యాప్తు అధికారుల ముందు హాజరు కావాల్సిందిగా %దీచీూ%లోని సెక్షన్ 35 కింద నోటీసు జారీ చేశారు. ఇంతే కాకుండా.. అరెస్టు సమయంలో పోలీసులపై రాళ్లు రువ్విన ఆరోపణలపై శంకర్‌పల్లి పోలీసులు ఆమెపై మరో కేసు నమోదు చేశారు. ఆసుపత్రిలో ఉన్న ఆమెకు మరో నోటీసు కూడా ఇచ్చే ప్రక్రియలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ఆర్టీసీ బస్సును వేగంగా ఢీకొన్న బైక్



**ఆకాంక్ష :** యూటర్న్ తీసుకుంటున్న ఆర్టీసీ బస్సును వేగంగా వచ్చిన బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. మెడ్చల్ జిల్లా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారంనాడు ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. మేడ్చల్‌లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. యూటర్న్ తీసుకుంటున్న ఆర్టీసీ బస్సును.. వేగంగా దూసుకొచ్చిన బైక్ ఢీ కొట్టింది. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు శివ(19), భాను(22)ఈ ప్రమాదంలో గాయపడ్డారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ఇద్దరిని.. వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పోలీసులు అప్రమత్తత కారణంగా ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి.

## తెలంగాణ ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ.. 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్!




**ఆకాంక్ష :** ఆరోగ్యశాఖలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారికి రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిషికేషన్ జారీ చేసింది. రెండ్రోజుల క్రితమే డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ థెరపిస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా మరో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరోగ్యశాఖలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారికి రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిషికేషన్ జారీ చేసింది.రెండ్రోజుల క్రితమే డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ థెరపిస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా మరో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది ఈమేరకు జూన్ 10 నుంచి దరఖాస్తులకు ఆహ్వానం పలకనుంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గడిచిన 17 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసినట్లు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. తాజాగా మరో 2322 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్, 1931 మల్టి పర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నట్టు తెలిపింది. అయితే ఇప్పటికే ఆయా పోస్టులకు సంబంధించిన ఫలితాలు విడుదల కాగా మెరిట్ జాబితాలు సిద్ధం చేస్తున్నారు అధికారులు.

# నన్ను రెచ్చగొట్టొద్దు.. చావుకు భయపడను



**ఆకాంక్ష :** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో విభేదాలు భగ్గుమన్నాయి. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పార్టీలోని కొందరు నేతలపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన గాంధీభవన్‌లో మల్లు రవిని కలిసి ఆరు పేజీల లేఖను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాకు రెండు రిజర్వు స్థానాలు కేటాయించడంలో తన కృషిని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సీఎం కావాలని తాను కోరుకుంటున్నానని, రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు వెలుగు చూస్తున్నాయి. మరీ ముఖ్యంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ నేతల మీద సంచలన ఆరోపణలు చేశారు. జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య వర్గ విబేధాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలోనే నేడు కొండా మురళి గాంధీ భవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీలోని విబేధాలు, జరుగుతోన్న తాజా పరిణామాలపై క్రమశిక్షణ కమిటీకి మొత్తం ఆరు పేజీలతో కూడిన లేఖను అందజేశారు. అనంతరం గాంధీభవన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కొండా మురళి మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే.. ఏ జిల్లాలో లేని విధంగా వరంగల్ జిల్లాలో మాత్రమే రెండు స్థానాలు రిజర్వు అయ్యాయని.. అందుకోసం తాను తీవ్రంగా కృషి చేశానని తెలిపారు. భారతదేశంలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా గెలిచిన వ్యక్తి కూడా తానేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ౦వంత్ రెడ్డి ఏళ్ల తరబడి ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకునే వ్యక్తి తానే అన్నారు కొండామురళి. అలానే కాంగ్రెస్ పెద్దలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పుకొచ్చారు. తనను ఎవరూ ప్రశ్నించలేదని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం చేసే పనిలో తాను నిత్యం బిజీగా ఉంటానని కొండా మురళి చెప్పుకొచ్చారు. అలానే తనను రెచ్చగొట్టొద్దని.. తాను మృత్యువుకు కూడా భయపడనని చెప్పుకొచ్చారు. తన బలమేంటో భారతదేశంలో అందరికీ తెలుసని.. తన శరీరంలో ఇంకా 4 బుల్లెట్లు ఉన్నాయని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేటప్పుడు.. తాను రాజీనామా చేసి వచ్చానని కొండా మురళి గుర్తు చేశారు. అది తన నిబద్ధత అని.. ఆయన స్పష్టం చేశారు. అలానే ప్రస్తుతం ఉన్న కొంత మంది నాయకుల మాదిరిగా తాను పార్టీ మారినా పదవిలో కొనసాగలేదని తెలిపారు. భారతదేశంలోనే ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగాగెలిచిన వ్యక్తి తానేనని..ఈ విషయం అందరికీ తెలుసన్నారు. అలానే తనను ఎవరూ పిలిచి.. ఈ విషయాలు వివరించమని చెప్పలేదని.. తానే పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ మీద అభిమానంతో వచ్చి వివరించానని చెప్పుకొచ్చారు.

# 'అన్నపూర్ణ' క్యాంటీన్ పేరు మార్పు.. రాజీవ్‌గా పేరు మార్చుకో రేవంత్: కేటీఆర్ ఫైర్



**తెలంగాణ :** తెలంగాణలో అన్నపూర్ణ క్యాంటీన్ల పేరును ఇందిరా క్యాంటీన్లుగా మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది సిగ్గుచేటు, హాస్యాస్పదమని అన్నారు. రేవంత్ రెడ్డి తన పేరును రాజీవ్ లేక జవహర్ అని మార్చుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ నిర్ణయాన్ని రద్దు చేస్తామని ప్రకటించారు. మరోవైపు, జీహెచ్ఎంసీ ఎదుట బీఆర్ఎస్ కౌన్సిలర్లు నిరసన తెలిపారు. పాత పేరు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ కూడా ఈ చర్యను పబ్లిసిటీ స్టంట్‌గా అభివర్ణించింది. తెలంగాణలో పేద ప్రజల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.5 భోజనం పథకం 'అన్నపూర్ణ' పేరును రాష్ట్ర ప్రభుత్వం మార్చిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరును ' ఇందిరా క్యాంటీన్ 'గా మార్చడం హాస్యాస్పదం, సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. దిల్లీలోని తమ పెద్దల ముందు మంచి మార్కులు కొట్టేయడానికి ఇలా చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. అంత అవసరం ఉంటే మీ పేరు మార్చుకోవచ్చు కదా అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యల చేశారు. రేవంత్ రెడ్డి తన పేరును మార్చుకుని 'రాజీవ్' లేదా 'జవహర్' అని పెట్టుకుంటే బాగుంటుందని కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ అర్థరహిత చర్యలన్నింటినీ రద్దు చేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీ సమావేశంలో అన్నపూర్ణ పథకం పేరును మార్చి 'ఇందిరా క్యాంటీన్'గా ఖరారు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పేరు మార్పు కేవలం నామమాత్రమే కాదని, పథకం యొక్క స్వరూపాన్ని, అందించే సేవలను కూడా విస్తృతం చేయాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వ పెద్దలు స్పష్టం చేశారు. అంతకుముందు భారతీయ రాష్ట్ర సమితి– బీఆర్ఎస్ కౌన్సిలర్లు శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్– జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండించారు. సాంస్కృతిక ప్రాముఖ్యతను పేర్కొంటూ.. ఒరిజినల్ పేరును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. క్యాంటీన్ సేవల్లో ఎటువంటి చేర్పులు లేనందున.. క్యాంటీన్ పేరు మార్చాలని %+ఎవీజ% తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ఆధారం లేదని నిరసనకారులు పేర్కొన్నారు. ఆరోపించారు. నిరసన చేయకుండా తమను అడ్డుకున్నారని టెప్పారు. ఈ సందర్భంగా ఓ కార్పొరేటర్ కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అన్నపూర్ణ క్యాంటీన్లు అని పేరు పెట్టిందని, దాన్ని మార్చకూడదు అని డిమాండ్ చేశారు. ఆ క్యాంటీన్లకు ఇందరి అని పేరు పెట్టడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీజేపీ కూడా వ్యతిరేకించింది. బీజేపీ జాతీయ ప్రతినిధి ఎన్వీ సుభాష్ ఈ చర్యను పబ్లిసిటీ స్టంట్‌గా అభివర్ణించారు. ఈ పేరు పెట్టడానికి కారణమేంటి అని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళు అయిన కారణంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఇది రిటర్న్ గిఫ్టా అని ప్రశ్నలు గుప్పించారు. రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబాన్ని ఇంప్రెస్ చేయడానికి ఇలాంటి చర్యలకు పాల్పడు తున్నారన్నారు.

# తెలంగాణకు ఇందిరా గాంధీ ఇవన్నీ ఇచ్చారు



**ఆకాంక్ష :** పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వాలు హైదరాబాద్‌కు ఎన్నో ప్రాజెక్టులు తెచ్చాయని, మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ వంటి వాటికి నిధులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదని, అమిత్ షాను కలిసి మరోసారి విజ్ఞప్తి చేస్తానని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ గచ్చిబౌలిలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. 'పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణకు హైటెక్ సిటీ వచ్చింది.. మన్మోహన్ సింగ్ పీఎంగా ఉన్నప్పుడు మెట్రో వచ్చింది. ఇక ఇందిరాగాంధీ హయాంలో హైదరాబాద్‌కు అనేక సంస్థలు వచ్చాయి. ఐడీఎల్, మిథాని, బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఐడీఎల్, ఈసీఐఎల్ వచ్చాయి. నేడు ఫార్మ రంగంలో హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయంటే ఇందిరా గాంధీ వల్లే. మరి నేను బీజేపీ నేతలను అడుగుతున్నాను.. మోదీ రాష్ట్రానికి ఏం ఇచ్చారు' అని సీఎం రేవంత్ రెడ్డి .. బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డిని ప్రశ్నించారు. 'మెదక్, చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, నిజామాబాద్, కరీంగనర్, ఆదిలాబాద్ ఎంపీలు బీజేపీ వాళ్లే. తెలంగాణలో సగం ఎంపీలను మీకే ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రజలు 8 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలను బీజేపీకి ఇచ్చారు. మరి మోదీ నుంచి మీరు రాష్ట్రానికి తెచ్చింది ఒక్కటి చూపించండి' అంటూ సీఎం రేవంత్ సవాల్ చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కూడా మోదీ మెట్రో ఇస్తున్నారు. గుజరాత్‌కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారు. ఢిల్లీకి యమునా ఫ్రంట్ రివర్, యూపీకి నమామి గంగా ఇచ్చారు అని తెలిపారు. అదే తాము తెలంగాణ కోసం మెట్రో విస్తరణ గురించి అడిగితే ఇవ్వడం లేదన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ఇవ్వడం లేదు. రీజనల్ రింగ్ రోడ్డు అడిగితే ఇవ్వడం లేదు. మేం ఏం పాపం చేశాం.. మా మీద ఎందకీ వివక్ష అంటూ సీఎం రేవంత్ రెడ్డి.. బీజేపీ నేతలను ప్రశ్నించారు. పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర బీజేపీ నేతల మీద విమర్శనాస్త్రాలు సంధించారు. 'నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లాను. ప్రధాని నరేంద్ర మోదీతో సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హెూం మంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్రానికి వస్తున్నారు. మరో సారి ఆయనను కలిసి రిక్వెస్ట్ చేస్తాను' అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు పీజేఆర్ ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను శనివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ చాలా వరకు తగ్గనుంది. రూ.140 కోట్ల అంచనా వ్యయంతో 2022 మార్చి 1న దీని నిర్మాణానికి గత ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ఈ సంవత్సరం జూన్ 15 నాటికి నిర్మాణం పూర్తయ్యింది. ఇప్పటికే అక్కడ రెండు ఫ్లైఓవర్లు నిర్మించగా, వాటిపై మూడో స్థాయి నిర్మాణంగా దీన్ని నిర్మించారు.

# ఎలక్ట్రిక్ బస్సులో నుంచి మంటలు

- ఎలక్ట్రిక్ బస్సులో మంటలు
- కరీంనగర్ బస్ డిపో 2లో ఘటన
- తప్పిన పెను ప్రమాదం
- ఎలక్ట్రిక్ బస్సులో మంటలు




**ఆకాంక్ష :** పర్యావరణ కాలుష్యం తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్న వేళ, కరీంనగర్ ఆర్టీసీ 2 డిపోలో ఎలక్ట్రిక్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. శనివారం ఉదయం కరీంనగర్ నుంచి జేబీఎస్ వెళ్లాల్సిన బస్సులో బ్యాటరీల నుంచి మంటలు రావడంతో ప్రయాణికులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ సకాలంలో స్పందించడంతో బస్సును కాపాడగలిగారు. పూర్తి వివరాలు మీకోసం పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సాహిస్తున్న సంగతి తెలిసిందే. వాటి మీద భారీ ఎత్తున రాయితీలు కూడా ప్రకటిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ఖర్చుల భారం నుంచి తప్పించుకునే అవకాశం లభిస్తుండటంతో చాలా మంది ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూపుతున్నారు. ప్రభుత్వాలు కూడా ప్రజా రవాణ వ్యవస్థలో ఎలక్ట్రిక్ వాహనాలను భాగం చేస్తున్నాయి. అయితే వీటి వినయోగం వల్ల లాభాలు చాలనే ఉన్న కొన్ని కారణాల వల్ల జనాలు ఇప్పటికి కూడా వీటిని కొనడానికి భయపడుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వల్ల పర్యవరణానికి మేలు జరిగినా.. అనుకోని కారణాల వల్ల అవి ఉన్నట్లుండి పేలి జనాలను భయపెడుతున్నాయి. తాజాగా శుక్రవారం నాడు కడపలో ఎలక్ట్రిక్ స్కూటీ పేలి మహిళ చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనను మరవకముందే.. తెలంగాణలో ఇదే తరహా ఘటన వెలుగు చూసింది. ఎలక్ట్రిక్ బస్సులో మంటలు చెలరేగాయి. అదృష్టం బాగుండి ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఆ వివరాలు.. ఎలక్ట్రిక్ బస్సు లో మంటలు చెలరేగిన సంఘటన కరీంనగర్‌లో చోటు చేసుకుంది. నగరంలో ఉన్న ఆర్టీసీ 2 డిపోలో ఎలక్ట్రిక్ బస్సు నుంచి ఉన్నట్లుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంది గమనించిన ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వెంటనే అలర్ట్ అయ్యారు. ప్రమాదం గురించి అగ్ని మాపక సిబ్బందికి సమాచారమందించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పడం మొదలుపెట్టారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఆర్టీసీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ ఆర్టీసీ 2 డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు శనివారం ఉదయం 5:30కు కరీంనగర్ నుంచి జేబీఎస్ వెళ్లాల్సి ఉంది. ఈక్రమంలో బస్సు డ్రైవర్ బస్సును బస్టాండ్‌లోని పాయింట్ మీదికి తీసుకెళ్లడానికి సిద్ధమవుతున్నాడు. సరిగ్గా అదే సమయంలో బస్సు కింద ఉండే బ్యాటరీల నుండి మంటలు వచ్చాయి. అయితే వెంటనే ఈ విషయాన్ని గమనించిన డ్రైవర్.. దీని గురించి ఆర్టీసీ అధికారులకు సమాచారం అందించాడు. డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు డిపోకు చేరుకున్న ఆర్టీసీ అధికారులు.. వారితోపాటు అగ్నిమాపక సిబ్బందిని కూడా తీసుకువచ్చారు. ఫైర్ ఇంజన్‌తో వచ్చిన సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి బ్యాటరీల నుంచి వస్తున్న మంటలను ఆర్పివేశారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి.. మంటలు ఆర్పివేయడంతో బస్సు దగ్ధం కాలేదని అధికారులు తెలిపారు. ఏమాత్రం ఆలస్యం జరిగినా పెద్ద ప్రమాదం వాటిల్లేదని అధికారులు వెల్లడించారు. మంటలు ఆగిపోవడంతో అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకుననారు.

# బనకచర్ల...మరో కాళేశ్వరం..!





**ఆకాంక్ష :** బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నాయని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్ధతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్టపికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూములు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యుటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్పనక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి. అలా చేయకుండా బనకచర్ల జపం చేయడం సరికాదు. కేంద్రం తనకు అనుకూలంగా ఉందని చంద్రబాబు అతి విశ్వాసానికి పోరాదు.




# ఫోన్ ట్యాపింగ్ కేసు.. వారందరికీ కేటీఆర్ వార్నింగ్! చట్టపరమైన చర్యలు తప్పవంటూ..



**ఆకాంక్ష :** తెలంగాణలోని ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ పార్టీ నేతలపై అవాస్తవ ప్రచారం చేస్తున్న వారికి కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. అసత్య ప్రచారం, దుష్ప్రచారం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కేటీఆర్ ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనతో పాటు పార్టీ నేతలపై అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అబద్ధాలు అసత్యాలు దురుద్దేశపూర్వక ప్రచారాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణలో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ ట్యాపింగ్ కేసు విచారణ శరవేగంగా సాగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అగ్రనేతల అరెస్టులు కూడా జరగొచ్చని ఊహాగానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌పై కొంతమంది బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేస్తూ.. టాలీవుడ్ హీరోయిన్ల ఫోన్లు ట్యాపింగ్ చేసి.. వారిని లోబర్చుకోవాలని ప్రయత్నించారంటూ తీవ్రమైన ఆరోపణలు కూడా చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేటీఆర్ అలాంటి వాటిపై ఘాటుగా స్పందించారు. “కొంతమంది వ్యక్తులు మీడియా ముసుగులో కావాలనే ఇలాంటి నీచమైన దుష్ప్రచారం చేస్తున్నారు. కావాలని కొన్ని మీడియా సంస్థలు, కొంతమందితో జట్టు కట్టి ఒక ముఠాగా మారి చేస్తున్న దుష్ప్రచారంపై చట్టపరంగా తగిన సమాధానం చెబుతాం. గత కొన్ని నెలలుగా కొంతమంది విలేకరుల వేషం వేసుకున్న కొంతమంది మీడియా సంస్థల యజమానులు నా పైన వ్యక్తిగతంగా, మా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విషం చిమ్ముతున్నారు. అలాంటి వ్యక్తులు వ్యక్తపరుస్తున్న నీచమైన అభిప్రాయాలు నాపైన వ్యక్తిగతంగా ఎలాంటి ప్రభావం చూపించవు. కానీ పదేపదే వీరు చేస్తున్న వ్యక్తిత్వ హననం వలన మా కుటుంబ సభ్యుల పైన తీవ్రమైన దుష్ప్రభావం చూపిస్తున్నాయి. మీడియా రూపంలో వీరు చేస్తున్న దాడులు నా శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులను, పార్టీ శ్రేణులను బాధ కలిగిస్తున్నాయి. వారి ఒక్కొక్కరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. కలిసికట్టుగా వెనుక ఉండి నడిపిస్తున్న వారితోపాటు, దుర్మార్గపూరితంగా ఇలాంటి నీచమైన ప్రయత్నాలు చేస్తున్న ప్రతి ఒక్కరికి తగిన రీతిలో చట్టపరంగా ఎదుర్కొంటాం.” అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆటవికం, అమానుషం - ఇంతకంటే దారుణం ఉంటుందా..? మహిళను చెట్టుకు కట్టేసి..



**ఆకాంక్ష :** వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో అమానుష ఘటన వెలుగుచూసింది. వివాహేతర సంబంధం ఆరోపణలతో మహిళను బంధించి, దారుణంగా వేధించారు. బాధితుల ఆచూకీ తెలియకపోవడం ఆందోళనకరంగా మారింది. పోలీసులు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి.. ఆటవికం, అమానుషం.. ఈ ఘటన గురించి ఏం చెప్పాలి.. అజ్ఞానంతో పశువుల కంటే దారుణంగా ప్రవర్తించారు. ఒక వివాహిత అక్రమ సంబంధం పెట్టుకుందన్న ఆరోపణలతో.. కొందరు ఆమెను బంధించి, వివస్త్రను చేసి అత్యంత దారుణంగా ప్రవర్తించారు. ఆమె జననాంగాల్లో జీడి పొడి పోసి పాశవికంగా వ్యవహిరించారు. బాధితురాలు ఎంత వేడుకున్నా వారు వినలేదు. ఆపై ఆమెతో పాటు వివాహేతర సంబంధం పెట్టుకున్నారని ఆరోపిస్తున్న వ్యక్తికి అరగుండు కొట్టారు. మాటల్లో చెప్పలేనట్లుగా ప్రవర్తించారు నిందితులు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో ఈ దారుణం వెలుగుచూసింది. తన భర్త ఆ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని రాజు భార్య కుటుంబసభ్యులకు చెప్పింది. దీంతో భార్య తరపు బంధువులు రాజు, సదరు మహిళను దొరకబట్టి అమానవీయంగా దాడిచేశారు. ఆ తరువాత ఆ ఇద్దరినీ ఏం చేశారో ఇప్పటివరకు ఆచూకీ తెలియడం లేదు. తప్పు చేశారని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారా? మీరే దాడి చేసి పనిష్మెంట్ ఇస్తారా అంటూ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఘటనపై సీరియస్ అయ్యారు పోలీసులు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# మీరు ఏటీఎంకి వెళ్లి ఇలా చేస్తున్నారా.. అయితే బీకేర్‌ఫుల్!



**ఆకాంక్ష :** మీరు ఏటిఎంలో డబ్బులు డ్రా చేయడానికి లేదా.. డిపాజిట్ చేయడానికి వెళ్తున్నారా.. ఆలా ఏటీఎంకి వెళ్లినప్పుడు మీరు ఫోన్‌లో మాట్లాడుతూ.. పక్కనే ఉన్న వారు డబ్బులు తీసేందుకు హెల్ప్ చేస్తామాంటే ఒకే చెబుతున్నారా.. అయితే బీకేర్‌ఫుల్.. ఎందుకంటే కొందరు కేటుగాళ్లు ఇలానే మిమ్మల్ని మాటల్లో పెట్టి సాయం చేస్తున్నట్లు నమ్మించి మోసాలకు పాల్పడవచ్చు. తాజాగా ఇలానే ఓ వ్యక్తికి సహాయం చేస్తున్నట్లు నమ్మించిన బాధితుడి అకౌంట్ నుంచి సుమారు రూ.31 వేలు డ్రాచేసుకొని వెళ్లిపోయాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెలితే.. టేకుపల్లి గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్స్, నెట్ సెంటర్ నిర్వాహకుడు యదళ్లపల్లి బాలకృష్ణ తన దుకాణంలో పనిచేసే సూర్యతేజకు తన ఏటీఎం కార్డు ఇచ్చి డబ్బులు డ్రా చేసుకుని రావాలని పంపించాడు. అయితే ఏటీఎంకు వెళ్లిన సూర్యతేజ ఫోన్‌లో మాట్లాడుతూ ఏటీఎంలో డబ్బులు తీసేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో ఏటీఎంలోకి గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చారు. డబ్బులు తీయడం అలా కాదని చెప్పి.. తేజను తికమకపెట్టి అతని కార్డును మార్చేసి వేరే కార్డుని ఇచ్చారు. అయితే ఇద్దరిలో ఓ వ్యక్తి సూర్యతేజకు సహాయం చేస్తున్నట్లు నటించాడు. ఫోన్‌లో బిజీగా మాట్లాడుతున్న సూర్యతేజ అవేమీ గమనించలేదు. డబ్బులు తీసి ఇస్తారు కదా అని వాళ్లకు ఏటీఎం పిన్ నెంబర్ కూడా చెప్పాడు. ఇదే అదునుగా చేసుకున్న కేటుగాళ్లు.. డబ్బులు డ్రా చేస్తున్నట్టు కార్డును ఏటీఎం మిషన్‌లో పెట్టి పిన్ ఎంటర్ చేశారు.. వెంటనే దాన్ని క్యాన్సల్ చేసి ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయిందంటూ తేజకు చెప్పారు. వెంటనే మిషన్‌లోని కార్డును తీసుకొని తమ చేతిలో ఉన్న మరో పనిచేయని కార్డును తేజకు ఇచ్చి ఒకరి వెనుకాల ఒకరు ఏటీఎం నుంచి జారుకున్నారు. అయితే వాళ్లు ఏటీఎం మార్చింది కనిపెట్టలేని సూర్యతేజ మరోసారి ప్రయత్నించగా ట్రాన్సాక్షన్ ఫెయిల్డ్ అని రావడంతో తిరిగి షాప్‌కు వెళ్లిపోయాడు.